# 'నీట్'లో మెరిశారు

## సత్తా చాటిన ప్రైవేటు కళాశాలల విద్యార్థులు

ఖమ్మం అర్బన్, జూన్ 14: వైద్య విద్యలో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో గత నెలలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శనివారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో ఖమ్మం జిల్లా విద్యా కుసుమాలు విరబూశాయి. కష్టపడితే ఫలితం రాక తప్పదని జిల్లాలోని పలు ప్రైవేటు కళాశాలల విద్యార్థులు నిరూపించారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతో రాణించారు. జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారు.

### 'న్యూవిజన్'కు జాతీయస్థాయి ర్యాంకులు..



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో న్యూవిజన్ చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు జాతీయస్థాయి ఉత్తమ ర్యాంకులతో రాణించినట్లు ఖమ్మం న్యూవిజన్ జూనియర్ కళాశాల చైర్మన్ మందు గోపాలకృష్ణ ప్రసాద్ తెలిపారు. తమ విద్యార్థుల్లో సంహిత-951, సాయిచరణ్‌సింగ్-1114, గోపీచంద్-1187, ఆకాంక్ష-1197, వైష్ణవి-1535, సాయిశ్రుతి-2571, దివ్య-2991, చైతన్యసాయి-3058, అక్షిత-4281, శీతల్-5553, వివేక్-5672, యశ్వంత్-5743వ ర్యాంకులతో జిల్లా టాపర్లుగా నిలిచినట్లు వివరించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాలేజ్ డైరెక్టర్ సీహెచ్ గోపీచంద్, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తిక్, ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, శ్రీనివాసరావు అభినందించారు.

### 'శ్రీచైతన్య' విజయకేతనం..



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో శ్రీచైతన్య డైరెక్టర్ శ్రీవిద్య

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని, అత్యధిక మెడికల్ సీట్లు సాధించబోతున్నారని ఖమ్మం శ్రీచైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. తమ విద్యార్థుల్లో దుర్గా-267, మనోహర్-541, చందన-1229, రోహిత-2801, భూమిక-3104, శ్రీనిధిజ్యోతిర్మయి-3255, శ్రీలేఖ-3658, స్వరాజ్‌పాల్-4175, లిఖిత-4445, ప్రియాంశ-4481, రక్షిత-5898, హేమశ్రీ-6011, విషి-6293వ ర్యాంకులతో సత్తా చాటినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ సాయిగీతిక, జీఎం చేతన్‌మాధుర్, డీన్ వర్మ, కృష్ణ, ఏజీఎంలు బ్రహ్మం, ప్రకాష్, గోపాలకృష్ణ అభినందించారు.

### 'రెజొనెన్స్' ప్రభంజనం..



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో రెజొనెన్స్ డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఖమ్మం రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు తెలిపారు. తమ విద్యార్థుల్లో వైఎస్‌రెడ్డి-460, మాల్యాద్రి-444, లావణ్య-442, బీణా-407, అజయ్‌కుమార్-372, హరికృష్ణ-330, లావణ్య-325, సిరిచందన-300 మార్కులు సాధించినట్లు వివరించారు. పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, బోధనానుభవం కలిగిన నిర్వాహకులే ఈ విజయానికి కారణమని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను డైరెక్టర్లతోపాటు ప్రిన్సిపాళ్లు సతీష్, భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

### 'కృష్ణవేణి' జయకేతనం..





ప్రతిభ కనబర్చిన కృష్ణవేణి కళాశాల విద్యార్థినులు

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు జయకేతనం ఎగురవేసినట్లు ఖమ్మం కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. తమ విద్యార్థుల్లో రాగ్ని-556, నందిని-505, కావ్య-479, గీతికాశ్రీ-479, అశ్విన్-467, అనిల్‌కుమార్-456, చార్మీ-449, గీతాశ్రీ-447, హరిణి-441, మాధవన్-434, షెబరాణి-430, దివ్యశ్రీ-424, దుర్గ మహేశ్-423, దేవంశీష్-421, మోహిత్‌కుమార్-420, రాకేశ్-418, నిస్సిఅమూల్య-418, వినీత-414, హసిని-413, నవ్య-408 మార్కులు సాధించి ప్రతిభ చూపినట్లు వివరించారు. మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకడమిక్ ఇన్‌చార్జి ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ అధ్యాపకులు అభినందించారు.

### 'హార్వెస్ట్'కు ఉన్నత శ్రేణి ఫలితాలు..





ప్రతిభ కనబర్చిన 'హార్వెస్ట్' విద్యార్థులు

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు ఉన్నత శ్రేణి ఫలితాలు సాధించారని ఖమ్మం హార్వెస్ట్ జూనియర్ విద్యాసంస్థల అధినేత పోపూరి రవిమారుత్ తెలిపారు. తమ విద్యార్థుల్లో నయమాంజలి 564 మార్కులతో 3321వ ర్యాంకు, రాణి ఉమా అలేఖ్య 544 మార్కులతో 6586వ ర్యాంకు, భార్గవి 449 మార్కులతో 1181 వ ర్యాంకు, శ్రీమయి 356 మార్కులతో 6727వ ర్యాంకు, అన్షియముస్కాన్ 487 మార్కులతో 8420వ ర్యాంకు, సరోజ్‌రాజ్‌పురోహిత్ 472 మార్కులతో 30997 ర్యాంక్ సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రామ సహాయం పార్వతిరెడ్డి , అధ్యాపకులు అభినందించారు.

### 'ఎస్ఆర్' విజయభేరి..




ప్రతిభ కనబర్చిన ఎస్ఆర్ విద్యార్థులతో ఆధ్యాపకులు

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు విజయభేరి మోగించారని ఖమ్మంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల చైర్మన్ వరదరెడ్డి తెలిపారు. తమ విద్యార్థుల్లో ప్రియాంక-100, సంతోష్-1392, ఆకాష్-1946, ఉమేష్‌చంద్ర-2438, గాంధీ-4233 ర్యాంకులు సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విదాయర్థులను కళాశాల డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సీఈవో సురేందర్‌రెడ్డి, డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, చీఫ్ జోనల్ ఆఫీసర్ సదన్‌రావు, జోనల్ ఇన్‌చార్జి విజయభాస్కర్‌రెడ్డి, డీన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు అశోక్, శ్రీనివాస్, సుధాకర్, బ్రహ్మం, అధ్యాపకులు అభినందించారు.

### 'డాక్టర్స్ అకాడమీ'కి 307వ ర్యాంక్..



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో డాక్టర్స్ మెడికల్ అకాడమీ డైరెక్టర్స్ సతీష్, భరణి

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్ తెలిపారు. రాజధాని మినహా రాష్ట్రంలో 626 మార్కులను తమ విద్యార్థిని టీ.వెన్నెల సాధించినట్లు చెప్పారు. తమ విద్యార్థుల్లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 307వ ర్యాంకు, తెలంగాణ 11వ ఓపెన్ ర్యాంక్‌ను సాధించడం ఖమ్మానికే గర్వకారణమన్నారు. తమ విద్యార్థుల్లో రిషికశర్మ-588, ప్రియాంక-521, అతియా తరణమ్-509, వర్ష-505, మోక్షితశరణ్య-496, సమీపమధార్-496, రెనుశ్రీ-489, యశ్వంత్-482, అయేషాస మీర-481, క్షేత్ర-474, వెన్నెల రెడ్డి-467, విక్షిత-463, అనుష-461, నసీమ్-467, వైష్ణవి-451, సునైనా-450, విఘ్నేశ్‌రెడ్డి-444, అక్షయ, ఇందు-443, లోహిత-440, ఆరుష్‌నందన్-439 మార్కులు సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను డైరెక్టర్లు అభినందించారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డికి హరిప్రియ పరామర్శ



పల్లా రాజేశ్వరరెడ్డిని పరామర్శిస్తున్న హరిప్రియ, హరిసింగ్‌నాయక్ దంపతులు

ఇల్లెందు, జూన్ 14: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి ప్రమాదవశాత్తు కింద పడి హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, హరిసింగ్‌నాయక్ దంపతులు శనివారం పరామర్శించారు.

## ఆర్టీసీ బస్సులో సీట్ల కోసం మహిళల వాగ్వాదం

బూర్గంపాడు, జూన్ 14: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడంతో ప్రతిరోజు ఏదో ఒకచోట మహిళల మధ్య గొడవలు జరుగుతూనే ఉన్నాయి. అధిక సంఖ్యలో మహిళలు ప్రయాణాలు చేయడం, దానికితోడు సరిపడా బస్సులు లేకపోవడంతో సీట్ల కోసం తరచూ గొడవలు పడుతున్నారు. తాజాగా భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు భద్రాచలం నుంచి కరీంనగర్ వెళ్తున్నది. ఈ క్రమంలో సారపాక పెట్రోల్‌బంక్ వద్ద శనివారం రాత్రి మహిళలు సీట్ల కోసం వాగ్వాదానికి దిగారు. దీంతో వారికి సర్దిచెప్పలేక డ్రైవర్, కండక్టర్ ఇద్దరూ బస్సు నుంచి కిందకు దిగి వెళ్లిపోయరు. సుమారు అరగంటకు పైగా మహిళల మధ్య గొడవ కొనసాగింది.

## వన్య మృగాల వేటగాళ్లు అరెస్టు

ములకలపల్లి, జూన్ 14: మండలంలోని చాపరాలపల్లి ఈస్టు బీట్ పరిధిలో స్థానిక అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ కిషన్, బీట్ ఆఫీసర్లు మహేశ్‌బాబు, మారేశ్‌లతో కలిసి అడవిలో గస్తీ తిరుగుతుండగా కొందరు వ్యక్తులు అడవిలో తుపాకీతో వన్యప్రాణుల కోసం గాలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని, వారివద్ద నుంచి వేటకు వినియోగించే నాటు తుపాకీ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వేటగాళ్లు కుమ్మరిపాడుకు చెందిన పద్దం సీతయ్య, పద్దం వినోద్, మరికొంతమంది ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై స్థానిక బీట్ ఆఫీసర్ మహేష్‌బాబును వివరణ కోరగా.. వన్యప్రాణుల వేటగాళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి నాటుతుపాకీని స్వాధీన పర్చుకున్నది వాస్తవమే అన్నారు. నిందితులను ములకలపల్లి రేంజ్ కార్యాలయానికి తరలించామని పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామన్నారు.

## అనారోగ్యంతో సీఆర్‌టీ మృతి

టేకులపల్లి , జూన్ 14: మండలంలోని లచ్చతండా గ్రామానికి చెందిన సీఆర్‌టీ బానోత్ మంగీలాల్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య , పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి ఆయన భౌతికకాయాన్ని వేర్వేరుగా సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు పీఆర్‌టీయూ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు నరసయ్య, ఉపాధ్యక్షుడు రవీందర్, టేకులపల్లి మండల అధ్యక్షుడు మోతీలాల్, నాయకులు ఉన్నారు.

## మద్యం పట్టివేత

ఇల్లెందు/ఇల్లెందు రూరల్, జూన్ 14: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ మహిళను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో బోయిన నాగమణి తన కిరాణషాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న సమాచారం మేరకు ఇల్లెందు ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తన సిబ్బందితో కలిసి శనివారం దాడి చేశారు. ఆమె వద్ద నుంచి 134 మద్యం బాటిళ్ళు, ఐదు బీర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.19,500లు ఉంటుందన్నారు. ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి

మణుగూరు టౌన్, జూన్ 14: వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన వ్యక్తి పిడుగుపాటుకు గురై మృతి చెందిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకున్నది. మండలంలోని రేగులగండి గ్రామానికి చెందిన కుంజ జగన్ (40) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. వ్యవసాయ పనుల నిమిత్తంలో పొలంలో పనులు చేస్తుండగా శనివారం సాయంత్రం పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఇది గమనించిన చుట్టుపక్కల పొలాల రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య దేవి, నలుగు పిల్లలు, తండ్రి ఉంగయ్య ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

అశ్వారావుపేట రూరల్, జూన్ 14: మండలంలోని ఉట్లపల్లి గ్రామ సమీపంలో ద్విచక్రవాహనం అదుపు తప్పి కింద పడడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. కేశప్పగూడెం గ్రామానికి చెందిన బేతి శిరమయ్య, ఆనంద్, రమేశ్ ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంపై అశ్వారావుపేట వచ్చి పనులు చేసుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా ఉట్లపల్లి సమీపంలో అదుపు తప్పి కిందపడ్డారు. శిరమయ్యకు తలకు గాయమైంది. ఆనంద్, రమేశ్‌కు స్వల్పగాయాలయ్యాయి.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ స్వీపర్

భద్రాచలం, జూన్ 14: భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న లక్ష్మి నిజాయితీ చాటుకున్నది. బస్టాండ్‌లో ప్రయాణీకుడు పర్సును పోగొట్టుకోగా అది లక్ష్మికి దొరికింది. పర్సును స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావుకు లక్ష్మి ఇవ్వగా పర్సు తెరిచి చూడగా అందులో రూ.10వేలు, ఆధార్‌కార్డు ఉన్నాయి. ఆధార్‌కార్డు ఫోన్‌నెంబర్ ఆధారంగా ఫోన్ చేయగా గుంటూరుకు చెందిన పాలడుగు శివగా గుర్తించారు. అతనికి విషయం చెప్పగా శివ ఆర్టీసీ బస్టాండ్‌కు రావడంతో అతనికి స్వీపర్ లక్ష్మి ఆ పర్సును అందించారు. స్వీపర్‌ను స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.

## 'రైతునేస్తం' ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 14 (నమస్తే తెలంగాణ) : ఈ నెల 16వ తేదీ సోమవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశించారు. శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతువేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## 'అదాలత్‌లో రాజీపడితే ఇరు వర్గాలూ గెలిచినట్లే'

ఇల్లెందు/ మణుగూరు టౌన్, జూన్ 14: కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసుల్లో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజీకుదుర్చుకున్నట్లైతే ఇరువర్గాలు గెలిచినట్లే అవుతుందని ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచంద్రికరెడ్డి, మణుగూరు జడ్జి సూరిరెడ్డి అన్నారు. ఇల్లెందు, మణుగూరు కోర్టుల ఆవరణల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో వారుమాట్లాడారు. వివిధ కేసులను పరిష్కరించారు.

## జిల్లా ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్‌గా జోషి

పాల్వంచ రూరల్, జూన్ 14 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్‌గా జగన్నాథపురం గ్రామస్తుడైన బాదర్ల జోషి కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా రవాణా అథారిటీ మెంబర్‌గా నియమితుడైన రిషికుమార్ శనివారం కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# పీఆర్‌టీయూ టీఎస్ సమావేశంలో రసాభాస

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని నిలదీసిన సస్పెండెడ్ నేతలు
- తమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ సభా వేదిక ఎదుట పడుకొని నిరసన
- ఎన్నికల్లో పూల రవీందర్‌కు మద్దతిచ్చారంటూ ఇప్పటికే పలువురి సస్పెన్షన్
- నిరసనను పట్టించుకోకుండా తనకు అనుకూలమైన వ్యక్తికి జిల్లా అధ్యక్ష పదవి



ఎమ్మెల్సీ ఎదుట నేలపై పడుకుని నిరసన తెలుపుతున్న పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు

పాల్వంచ, జూన్ 14: పీఆర్‌టీయూ టీఎస్ భద్రాద్రి జిల్లా కమిటీ ఎంపిక కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి సమక్షంలో శనివారం పాల్వంచలో జరిగిన ఆ సంఘం జిల్లా సమావేశం రసాభాసగా మారింది. పాల్వంచలోని టీటీడీ కల్యాణ మంటపంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి హాజరయ్యారు. అయితే, ఇటీవలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంఘం అధికారిక అభ్యర్థి అయిన శ్రీపాల్‌రెడ్డికి కాకుండా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పీఆర్‌టీయూ టీఎస్ పూర్వ ఎమ్మెల్సీ పూల రవీందర్‌కు మద్దతిచ్చారన్న కారణంతో పీఆర్‌టీయూ టీఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు డీ.వెంకటేశ్వరరావు సహా ఇతర నేతలు సంగమేశ్వరరావు, హీరాలాల్, వెంకటేశ్వరరావులను రెండు నెలల క్రితం ఆ సంఘం సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో శనివారం పాల్వంచలో ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ ఎన్నిక సమావేశానికి శ్రీపాల్‌రెడ్డి హాజరుకాగా.. సస్పెండ్ అయిన నేతలు కూడా ఈ సమావేశానికి వచ్చారు. తమ సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సభా వేదిక ఎదుట నేలపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికీ శ్రీపాల్‌రెడ్డి ఈ నిరసనను పట్టించుకోకుండా జిల్లా అధ్యక్షుడిగా తనకు అనుకూలమైన నరసయ్య అనే వ్యక్తిని ఎంపిక చేశారు. అయితే, నరసయ్య ఎంపికపై జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులంతా వ్యతిరేకించారు. దీంతో అప్పటికే కొనసాగుతున్న సస్పెండ్ నేతల నిరసనకు.. నరసయ్య ఎంపికను వ్యతిరేకించిన ఉపాధ్యాయుల నిరసన కూడా తోడు కావడతో సభా ప్రాంగణమంతా గందరగోళంగా మారింది. అందరూ వాదోపవాదాలకు దిగారు. దీంతో డీఎస్పీ సతీశ్‌కుమార్, సీఐ సతీశ్, ఎస్సై సుమన్‌లు సభా ప్రాంగణానికి చేరుకొని నిరసనకారులను శాంతింపజేశారు. అనంతరం ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు. తరువాత జిల్లాలోని 23 మండలాలల నుంచి వచ్చిన ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు 46 మంది కలిసి సంఘం జిల్లా నూతన కమిటీని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా డీ.వెంకటేశ్వరరావును, ప్రధాన కార్యదర్శి బీ.రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 'విద్యార్థులు చదువులో ముందుండాలి'

ఇల్లెందు రూరల్, జూన్ 14: విద్యార్థులు చదువులో ముందుండాలని ఇల్లెందు ఏరియా జీఎం కృష్ణయ్య అన్నారు. శనివారం మండలంలోని గార్లలో గల బంజారా సేవా సమితి స్కూల్‌లో అదనపు తరగతి గదులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించాలన్నారు. డీజీఎం పర్సనల్ తుకారాం, అధికారులు రవికుమార్, వెంకటేశం, అజయ్, జోగిరాం, బానోత్ సన పాల్గొన్నారు.

## 'కష్టపడ్డ వారికే పదవులు ఇవ్వాలి'

ఇల్లెందు రూరల్, జూన్ 14: పార్టీ కోసం కష్టపడే వారికే పదవులు ఇవ్వాలని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావును కోరారు. కొత్తగూడెంలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేసే వారికే పదవులు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. నేతలు దిండిగాల రాజేందర్, పరుచూరి వెంకటేశ్వర్లు, సిలివేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గొత్తికోయ గ్రామాల్లో పోలీసుల పర్యటన

అశ్వాపురం, జూన్ 14: మండలంలోని మారుమూల గ్రామం మనుబోతులగూడెం పంచాయతీ గుత్తికోయ గుంపు, మల్లయ్యగుంపును అశ్వాపురం సీఐ అశోక్ ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ పార్టీ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ మావోయిస్టులకు సహకరించవద్దని, ఎవరైనా కొత్తవారు వస్తే పోలీసులకు స

## 'అపరిచితులు సంచరిస్తే సమాచారమివ్వండి'

మణుగూరు టౌన్, జూన్ 14: గ్రామాల్లో కొత్తవారు, అపరిచితులు సంచరిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని మణుగూరు సీఐ నాగబాబు అన్నారు. మండలంలోని ఖమ్మంతోగు, బుగ్గ వలస ఆదివాసీ గిరిజన గ్రామాన్ని శనివారం ఎస్సై రంజిత్, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఆదివాసీ గిరిజనులకు అవగాహన కల్పించారు. మాచారం ఇవ్వాలని అన్నారు.

## మండల, పట్టణ అధ్యక్షులకు రేగా అభినందన

మణుగూరు టౌన్, జూన్ 14: బీఆర్‌ఎస్ మణుగూరు మండల అధ్యక్షుడిగా కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడిగా కుంటా లక్ష్మణ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం మణుగూరులోని బీఆర్‌ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు వారిని అభినందించారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా పావని

కొత్తగూడెం టౌన్, జూన్ 14: జిల్లా కోర్టు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా పాల్వంచకు చెందిన మహిళా న్యాయవాది ముమ్మాడి పావనిని నియమిస్తూ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పావని నియామకం పట్ల బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, జనపరెడ్డి గోపీకృష్ణ, కనకం చిన్ని కృష్ణ, ఐఎల్‌పీఏ బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పిడుగుపడి రూ.50 వేలు నష్టం

అశ్వారావుపేట రూరల్, జూన్ 14: పిడుగుపడి రూ50వేలు నష్టం వాటిల్లిన ఘటన శనివారం మండలంలోని ఆసుపాకతండాలో చోటు చేసుకున్నది. మండలంలోని ఆసుపాక తండాలోని భూక్యా అల్లిబాబు ఇంటి ఆవరణలోని కొబ్బరి చెట్టు పై శనివారం పిడుగుపడడంతో చెట్టు స్వల్పంగా కాలిపోయింది. దీంతో ఇంటిలో ఉన్న టీవీ, ఫ్రిజ్, కూలర్, ఫ్యాన్లు కాలి రూ.50 వేలు పైగా నష్టం వాటిలినట్లు బాధితులు తెలిపారు.

## మానస సరోవరం యాత్రకు పాల్వంచ వాసి

పాల్వంచ, జూన్ 14: కైలాష్ మానస సరోవరం యాత్రకు పాల్వంచ పట్టణానికి చెందిన పీవీకే ఉపేందర్ ఎంపికయ్యారు. ఐదేళ్ల తర్వాత ఈ నెల 15న ఈ యాత్ర ప్రారంభంకానుంది. ఈ యాత్ర కోసం దేశవ్యాప్తంగా సుమారు 6 వేల మంది ఆన్‌లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోగా.. డిజిటల్ లాటరీ పద్ధతి ద్వారా 720 మందిని ఎంపిక చేశారు. ఇందులో ఉపేందర్ ఒకరు.

## సెక్యూరిటి సిబ్బందితో జీఎం సమీక్ష

కొత్తగూడెం సింగరేణి, జూన్ 14: సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా ఎస్‌అండ్‌పీసీ కార్యాలయంలో జీఎం సెక్యూరిటీ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఆధ్వర్యంలో శనివారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎస్‌అండ్‌పీసీ విభాగంలో ఎస్‌అండ్‌పీసీ సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించాల్సిన విధివిధానాలను తెలియజేశారు.

## కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన ప్రజారోగ్య శాఖ డైరెక్టర్

కొత్తగూడెం గణేష్ టెంపుల్, జూన్ 14: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ కొత్తగూడెంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని శనివారం సందర్శించారు. రక్తదానం కార్యక్రమాన్ని ప్రారంభించి దాని ప్రాముఖ్యతను వివరించారు. దానం చేయబడిన ప్రతి యూనిట్ రక్తం జీవిత బహుమతి అని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయాలన్నారు. డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్, జీజీహెచ్ సూపరింటెండెంట్ రాధామోహన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో జయలక్ష్మి, ఆర్‌ఎంవో రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మధువరణ్, డాక్టర్ పుల్లారెడ్డి, ప్రముఖులు పాల్గొన్నారు.

WANTED DRIVERS & OPERATORS
VK, OCP కొత్తగూడెం ఏరియాలో టిప్పర్లు, డోజర్లు, ఎక్స్‌కావేటర్లు, గ్రేడర్లు నడుపుటకు అనుభవంగల డ్రైవర్లు మరియు ఆపరేటర్లు కావలెను.
దరఖాస్తు చేయువారు మీ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికేట్స్, వ్యాలిడ్ లైసెన్స్, ఆధార్ కార్డు మరియు SCCL నుండి పొంది ఉన్నచో VTC, IME ధ్రువీకరణ పత్రములు మీ బయోడేటాకు జత చేసి ఈ క్రింది అడ్రస్‌కు 14-06-2025 నుండి 24-06-2025 లోపు పంపగలరు:
అడ్రస్: ఇం.నెం. 9/2/16, 1వ అంతస్తు, SBI మినీ బ్యాంక్ ప్రక్కన, రామాలయం దగ్గర, బాబు క్యాంప్ మెయిన్ రోడ్, చుంచుపల్లి (మండలం), కొత్తగూడెం-507 101. కంపెనీ మేనేజ్‌మెంట్: SCPL

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

PUBLIC NOTICE
Under the instructions of my client M/S Shriram Finance Ltd, KOTHAGUDEM Branch Rep. by its Branch Manager it is stated that POLEBOINA VENKATESWARLU S/o. Nageswar Rao, Aged: 42Years, Occ : Business, R/o. H.No.1-114, Dhanthelaboru Village, Palvoncha Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.
SHEDULE OF THE PROPERTY
ACC Sheet roofed house bearing H.No.22-3-197 (Assessment No. 1108006908) with a plinth area of 360 Sq.Feet in the house site of an extent of 155.55 Sq.yards or 130.05 Sq.Meters situated with in Municipal limits at Vikalangula Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District, SRO Limts Kothagudem, bounded by:EAST: Municipal Road, WEST : House of Illandula Ramu, NORTH : Ravi ITI College, SOUTH : Place of Vijaya Rao.
PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :14.06.2025

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
PLOT FOR SALE
★ కొమరవెల్లి కొండపోచమ్మ గుడి దగ్గరలో 150 Sq.yds. ప్లాట్ 6 లక్షలు మాత్రమే. 60 రోజులలో ఫుల్ అమౌంట్ పే చేసిన వారికి 5 గ్రామ్స్ గోల్డ్ & రిజిస్ట్రేషన్ ఫ్రీగా చేయబడును. ఫ్రీ సైట్ కాల్ మీ. 8919302962 / 7702925337.
NT-347052
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.